# మానవాళిని గూర్చిన సత్యము

**పాఠ్యోద్దేశం :** దేవుడు ఎట్లు, ఎందుకు మానవుని సృజించెనో వివరించి, మనలను దేవుడు రూపొందించిన రీతిలో సంతృప్తి పరుచుటకై ఆయన సంకల్పమును చూపుట.

## ఉపోద్ఘాతము

లోకములో నున్న మానవులు, తాము తీవ్రమైన సమస్యలు కలిగియున్నట్లు మనఃపూర్వకముగా ఒప్పుకొనినను, సంఘసహాయము కొఱకు వారిష్టపడుటలేదు. క్రైస్తవులలో కొంతమంది, తాము యిబ్బందిలోనున్నట్లు కనుగొనినప్పుడెల్ల, సలహాకొరకై సంఘనాయకులతో సంప్రదించుటకంటే, తరచుగా లోకమువైపు మళ్ళుచున్నారు. ఇంతకు ముందెన్నడు లేనివిధముగా యిప్పుడు, ఎక్కువమంది మనుష్యులు, యేసు యొక్క బోధకుల సహాయమును కోరకుండా, వ్యవహార సంబంధమైన సహాయమునే కోరుచున్నారు. అయినను, అనేకులు భూమిపై ఆయనే బోధకుడని, లోకములో ప్రేమను చూపు విషయములో ఆయన గొప్ప మాదిరిని కనబరచాడని, సంతోషముతో ప్రకటించుచున్నారు. మన జీవితములో మనము సమస్య కలిగి యున్నప్పుడు. మనలను సృజించిన వాని నుండి మనమెందుకు తొలగిపోవలెను? మనలను ఎలాగు సృజించెనో అది **మనసృష్టికర్తకు తెలియును** అని మనము నమ్ముచున్నామా? అయినప్పటికిని, సహాయము కోసము క్రైస్తవులు, మానసిక శాస్త్రము, మరియు యితర విజ్ఞాన శాస్త్రముల వైపు మళ్ళుచున్నారు. అనేక విధాలుగా మన జీవితమునుండి మన మతమును, మనము వేరుగానే వుంచుతున్నామనేదే వాస్తవము.

బోధకులు, సువార్తికులు, యేసు మన పాపముల కొరకై చనిపోయెనని బలముగా ప్రకటించుదురు. గాని, దేవుని రాజ్యములో ఆయన జీవపు బోధకుడుగా ఎల్లప్పుడూ ప్రకటించము. ఈ వరుసక్రమము పాఠములో, మన **జీవితమును మరియు మతమును** ఒకే ఛానల్‌లో నుంచుటకు ప్రయత్నించెదము. దేవుడు మనలను ఎందుకు, ఎట్లు సృజించెనో అనువాటితో మనము ప్రారంభించుదము. వాస్తవమునకు మనము క్రైస్తవమతమును ప్రకటిస్తూనే, యీ ప్రశ్నలకు జవాబును చెప్పెదము. దేవుడు మనలను సృష్టించిన రీతిలోనే, దేవుడు మరియు సాతాను, మనతో వ్యవహరించుదురని మనము జ్ఞాపకమందుంచుకొనవలెను. మనము కూడా అలాగే వ్యవహరించవలెను.

క్రైస్తవబోధకులు, ఎప్పుడైతే నిజజీవిత అంశములను గూర్చి బోధించుట ప్రారంభింతురో, మనుష్యులు, అతడు లేక ఆమె, మతము నుండి మానసిక శాస్త్రము వైపు మళ్ళినారని తరచుగా అందురు. మానవాళి ఎందుకు, ఎట్లు సృజించబడిరో అనునది వాస్తవమునకు బైబిలు అంశములని చూపుటకే, యీ క్రింది లేఖనములు యివ్వబడినవి.

1. ఎందుకు? రోమా. 8:28-30; ఎఫెసీ. 1:3-6; హెబ్రీ. 2:10
2. ఎట్లు? ఆది. 2:7; ప్రసంగి 12:7; 2 కొరింథీ. 4:16.
3. సహజకోరికలు
   - ఎ) లైంగికవాంఛ. 1 కొరింథీ. 7:1-5
   - బి) ఆకలి. మత్తయి 6:25-34
   - సి) సాంఘీక అంగీకారము. 2 కొరింథీ. 13:14; యోహాను 1:3-7; 1 పేతురు 1:22-25
   - డి) సాధన. 1 యోహాను 3:1; రోమా. 5:3-5; ఎఫెసీ, 2:11-13.
   - ఇ) భద్రత. హెబ్రీ. 12:26-29; 2 పేతురు 3:9-13; 1 కొరింథీ. 15:32-52.

## పాఠము

*మనుష్యుడు ఏపాటివాడు? అతని ఘనపరచనేల? అతనిమీద నీవు మనస్సు నిలుపనేల? ప్రతి పగలు నీవతని దర్శింపనేల. ప్రతిక్షణమున నీవతని శోధింపనేల? ఎంతకాలము నీవు నన్ను చూచుట మానకుందువు. నేను గుటక వేయువరకు నన్ను విడిచిపెట్టవా? నేను పాపము చేసితినా? నరులను కనిపెట్టువాడా, నేను నీ యెడల ఏమి చేయగలను? నాకు నేనే భారముగా నున్నాను. నీవేల గురి పెట్టితివి?* *యోబు 7:17-20*

*నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటివాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు? దేవుని కంటె వానిని కొంచెము తక్కువవానిగా చేసి యున్నావు మహిమా ప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసియున్నావు.* *కీర్తనలు 8:4,5*

'మానవుడేపాటివాడు? లేక మానవుడేమైయున్నాడు?' ఈ ప్రశ్నలను చింతనా పరులు అన్ని యుగాలలోను అడిగియున్నారు. గాని, సంపూర్ణ జవాబు నిమిత్తము వారు, క్రీస్తు కొరకు ఎదురు చూడవలసియున్నది. పైన చూపిన లేఖనములనుబట్టి యోబు, దావీదు మరియు అనేకులు నేడు క్రైస్తవులమైన మన మీనాడు కలిగి యున్నట్టు, ఈ ప్రశ్నకు జవాబును కలిగియుండలేదు. పాత నిబంధన ప్రవక్తలు, అర్థము చేసికొనలేకపోయిన సమాచారమును వారు కలిగియుండిరి. మర్మమైన వారియొక్క సందేశము, రక్షణనుగూర్చినది. మరియు పేతురు చెప్పినట్టు "ఆ తరువాత కలుగబోవు మహిమనుగూర్చినట్టిది." (1 పేతురు 1:10,11) "బయలు పరచబడిన మర్మమును యిప్పుడు మనము కలిగియున్నాము. "మానవుడేపాటివాడు"యని అపొస్తలుడైన పౌలు చెప్పినమాటలో జవాబు సంక్షేపింపబడినది. కొలొస్స. 1:24-27.

దేవుడు మనలను తన రాజ్యములో **మహిమాన్విత కుమారులగుటకు** సృజించెను. దేవునితో మనకున్న స్థానమును మనము కోల్పోయిన తర్వాత, రక్షణ అవసరమాయెను. యేసు దేవునియొద్ద

నుండి మనకొరకేతెంచి, మనయొక్క మహిమను గూర్చిన స్పష్టమైన అవగాహన ఆయన మనకిచ్చెను. తన కుమారులుగా వ్యవహరించునట్లు దేవుడు మనలను సృజించెను. అంతేగాకుండా, పాపమరణములనుండి మనలను రక్షించుటకు క్రీస్తుద్వారా ఒక పథకమును రూపొందించ నవసరము కూడా ఆయనకున్నది. (1 పేతురు 1:17-21).

ఆదాము, హవ్వలు భూమిపై కొంతకాలము దేవునితో మహిమాన్వితమైన సంబంధమును కలిగి యుండిరి. దేవునికి అవిధేయత చూపునట్లు సాతాను వారిని ప్రభావితం చేసెను, అది మొదటి పాపమయింది. దేవుని కవిధేయతే పాపము. మహిమకొరకే లోకమును **పాపము** పాడుచేసెను. అయినను, అది క్రైస్తవుల మనమహిమకొరకై దేవుని సంకల్పమును నాశనము చేయలేదు. మనం పాపం చేయాలని ఆయన కోరుకొనలేదు. పాపము చేతుమని ఆయనెరుగును. అందుచేతనే, క్రీస్తుద్వారా. తన కుమారులుగా మనలను దత్తత చేసుకొను **పథకమును**, జగత్తు పునాది వేయబడక మునుపే దేవుడు కలిగియుండెను. దయచేసి ఈ క్రింది లేఖనములను పరిశీలించుము.

> *తన చిత్తప్రకారమైన దయాసంకల్పము చొప్పున, యేసుక్రీస్తుద్వారా తనకు కుమారులుగా స్వీకరించుటకై, మనలను ముందుగా తనకోసము నిర్ణయించుకొని, మనము తన ఎదుట పరిశుద్ధులమును, నిర్దోషులమునై యుండవలెనని జగత్తు పునాది వేయబడక మునుపే, ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను.* ఎఫెసీ. 1:5,6

మీలోనున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయైయున్నాడని అనినపుడు, అపొస్తలుడైన పౌలు ఏమనుకొనెనో రోమా. 8:28-30 చదివిన తరువాత మనము అర్థము చేసి కొనగలము. ఈ లేఖనములో పౌలు, మనము క్రీస్తు సారూప్యములోనికి మార్చబడ వలెనని చెప్పెను. దేవునికి మనమెట్టి కుమారులము కావలెనని దేవుడు కోరెనో, సరిగా అదేరీతి కుమారుడుగా భూలోకంలో నున్నపుడు యేసు, తనను తాను కనుబరుచు కొనెను. దేవుడు **ముందుగా నిర్ణయించెను**. అనగా మన యొక్క ఆత్మలు, యేసుయొక్క శీలము, వ్యక్తిత్వములకు సారూప్యము చెందవలెనని ముందుగా నిర్ణయించెనని అర్థము. మన ఆత్మీయ పురోభివృద్ధి నిమిత్తమై దేవుడు రూపొందించిన విధానమును గూర్చి,"దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను." అని పేతురు వివరించెను (2 పేతురు 2:4) యేసు పరలోకము నుండి వచ్చి, తిరిగి పరలోకమునకు వెళ్ళకమునుపు, అట్టి ఆత్మీయ పెరుగుదల మానవునికి సాధ్యముగా కుండెను.

**ఆత్మ సంబంధమైన ప్రతీ ఆశీర్వాదము** లభించుచోటైన " క్రీస్తునందు" క్రైస్తవులు దత్తత చేయబడిరి. క్రీస్తు సారూప్యములోనికి మార్చబడుటకీ ఆశీర్వాదములు మనకు సహాయము చేయును. పాపమునుండి రక్షణ మాత్రమేకాదు ఆతరువాత కలుగబోవు మహిమలను గూర్చి మనమీ ఆశీర్వాదములద్వారా అనుభవించుదము. క్రీస్తు మరల వచ్చునప్పుడు, ఈ లోకముకొరకైన దేవుని సంకల్పము ముగియును. ఆ సమయమందు యీ క్రింది లేఖనముప్రకారము, యేసు అనేకులైన దేవుని కుమారులను మహిమలోనికి తెచ్చును.

> *ఎవని నిమిత్తము సమస్తమును, ఉన్నవో, యెవనివలన సమస్తమును కలుగుచున్నవో, ఆయన అనేకులైన కుమారులను మహిమకు తెచ్చుచుండగా వారి రక్షణకర్తను శ్రమల ద్వారా సంపూర్ణునిగా చేయుట ఆయనకు తగును.* హెబ్రీ. 2:10

కాలమునకు పూర్వమునుండిన నిత్యమును వెనుదిరిగి మనము చూచుటకీ లేఖనములనుపయోగించిన పక్షమందు యోబు, దావీదు ఏ సంగతులనుగూర్చి అడిగిరో, వాటిని స్పష్టముగా చూడగలము. దేవుడు మానవులను గూర్చి ఎందుకు ఆలోచన కలిగియున్నాడో, ఎందుకాయన మానవులను కనిపెట్టుచున్నాడో గ్రహించు దము. దేవుని రాజ్యపు జీవితము నుండి మానవుడు పాపములో పడిపోయినప్పటికిని, ముందుగా నిర్ణయించుకొనిన ఆయన సంకల్పమునుబట్టి, క్రీస్తు సువార్త ద్వారా ఆయన మనలను **పిలిచెను**. క్రీస్తునందు **నీతిమంతులుగా తీర్చెను**. పరలోక మందు తనను ప్రేమించువారిని **తన పిల్లలుగా క్రీస్తుతో కూడా ఉండునట్లు మహిమపరచెను**. దయచేసి ఈ క్రింది లేఖనమును పరిశీలించుము.

> *మరియు ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను ఎవరిని పిలిచెనో వారిని నీతిమంతులుగా తీర్చెను. ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమపరచెను.* రోమా. 8:30

మర్మమును యిది బయలుపరచినది. "నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడేపాటి వాడు?" అని దావీదు దేవుని అడిగిన ప్రశ్న లేక, "దేవుడు నిన్నెందుకు సృజించెను?" అని మానవుడు సాటిమానవుని అడిగే ప్రశ్నకు మనకు జవాబు దొరికినది. ఏలాగు అడిగినను, రెండిటికిని "మీ యందున్న క్రీస్తు మహిమ నిరీక్షణయైయున్నాడు." అను జవాబు ఒక్కటే తన నిత్యరాజ్యములో యేసుక్రీస్తులాంటి కుమారులనేకులు కావలెనని దేవుడు సంకల్పించెను మరియు, ఆయన వారిని కలిగియుండును. ఈ లోకము, కాలములు సృష్టింపబడుటలో మరేదైన ఉద్దేశము కలదా? మానవాళిని సృష్టించుటలో మరేదైనా ఉద్దేశమున్నదా? ఒక వేళ అట్టిదేదైనా వుండినయెడల, దేవుని వాక్యములో అది బయలు పరచబడలేదు. అంతేకాదు, మానవుడు, "దేవుని కుమారులుగా మనము వుండుట" కంటె, శ్రేష్ఠమైన ఉద్దేశమును తన జ్ఞానమంతటితో స్థాపించలేడు.

ఈ సామాన్య సత్యమునుగూర్చిన అనుభవజ్ఞానమును, మానవులందరూ కలిగి యుండ వలెనని దేవుడు కోరుచున్నాడు (1 తిమోతి 2:3,6). అనేకులైన కుమారులను కలిగియుండుట కొరకైన ఆయన సంకల్పమునుండి, యెవడును నశింపవలెనని ఆయన యిశ్చయించుటలేదు. (2 పేతురు 3:9). అయినను, మనలను సృజించుట లోని దేవుని ఏర్పాటును మనము అంగీకరించు టయు, అంగీకరింపక పోవుటయు నిర్ణయించుకొనుట మనకేవిడిచిపెట్టబడినది. దేవుడు

ప్రత్యామ్నయపథకమును అను గ్రహించుట లేదు. మనము మరణించిన తరువాత, దేవుని కుమారులుగా **పరలోకమున** కేగుదము. లేక అసలు వెళ్ళము. మనము **నరకమునకు** వెళ్ళుదము.

దేవుడు మనలను ఎందుకు సృజించెనో దేవునివాక్యమునుండి మనమిపుడు నేర్చుకొంటిమి. దేవుడు మనలను ఎట్లు నిర్మించెను? అను మరియొక ప్రాముఖ్యమైన ప్రశ్నను గూర్చి ఆలోచింతము. నిశ్చయముగా, "ఎట్లు" అనునది "ఎందుకు" అనుదానికి అభినందనీయము (complimentary) **దేవుడు రూపొందించిన విధానము ఆయన సంకల్పమునకు అనుగుణమైనది.** విశాలమైన తాత్పర్యములో చెప్పవలెననిన, దేవుడు ఆదిమానవుని రెండు భాగములుగా సృజించెను. (ఆది. 2:7) ఈ రెండు భాగములను, అపొస్తలుడైన పౌలు బాహ్యాపురుషుడని, ఆంతర్యపురుషుడని, గుర్తించి యున్నాడు. (2 కొరింధీ. 4:16-5:5) తాత్కాలికమైన యీ లోకములో, మన బాహ్యపురుషుడే భౌతికశరీరముగా నిర్మింపబడినది. భౌతికమరణములో, మన శరీరము తిరిగి నేలమంటితో కలిసిపోవును.

హృదయము, మనస్సు, మనస్సాక్షి, మరియు భౌతికముగా మరణించని యితరమైన వాటితో, మన **ఆంతర్యపురుషుడు** రూపొందింపబడెను. "మన్నయినది వెనుకటివలెనే మరల భూమికి చేరును, ఆత్మ దాని దయచేసి దేవునియొద్దకు మరల పోవును." అని సొలొమోను చెప్పినప్పుడు, ఆంతర్యపురుషుని ఆయన ఆత్మయని గుర్తించియున్నాడు. (ప్రసంగి 12:7) భౌతికమైన మన తల్లిదండ్రులు, భూపదార్థము, **బాహ్యపురుషునికి** మూలము. ఆంతర్యపురుషునికి మూలము దేవుడు. ఈ రెండింటిని, దేవుడు ఒకటిగా కూర్చగా, మానవుడు "జీవించు ప్రాణి" ఆయెను. ఇది గర్భధారణతో ప్రారంభమౌను.

భౌతిక మరణమీరెంటిని కొంతకాలము వేరుచేయును (యాకోబు 2:26). యేసు తిరిగి వచ్చునప్పుడు, క్రీస్తునందు నిద్రించుచున్న విశ్వాసులైన క్రైస్తవులు మహిమా న్వితమైన "బాహ్యపురుషుని"తో మృతులలోనుండి లేతురు. మన భౌతిక మరణము, విత్తనమును విత్తుటతో సారూప్యము కలిగియున్నదని అపొస్తలుడైన పౌలు (1 కొరింధీ. 15:35-53) లో సూచించుచున్నాడు. భౌతిక మరణము, మృతులలో నుండి లేచిన మహిమ శరీరమునకు విత్తనమువలె ఉపకరించును (1 థెస్స. 4:13-18). వాస్తవమునకు ప్రభువు వచ్చునప్పటికి, సజీవులుగానున్న మర్త్యమైన క్రైస్తవుల "బాహ్యపురుషులు" కనురెప్పపాటున మార్పు చెందుదురు (1 కొరింధీ. 15:51,52). దేవుడు మనలను రూపొందించిన విధానము, మనకొరకైన దేవుని సంకల్పమునకు అనుగుణమైనది.

దేవునితో సహవాసము కలిగినవారై మానవులు, యీ భూమి మీద నిరంతరము జీవించి యుండెడివారే. కాని, ఆదాము పాపము చేసినప్పుడు, బాహ్య, ఆంతర్యపురుషుల సంబంధమొక సమస్యయైనది. శరీర సంబంధి, **దురాశకు లోనగు స్వభావమును** కలిగి యున్నాడు. క్రీస్తులోని ఆశీర్వాదములు లభ్యముగాక పూర్వము, దేవుని సేవించగోరిన మానవుని సమస్య, యీ క్రింది లేఖనములలో వివరించబడినది.

> *అంతరంగపురుషుని బట్టి దేవుని ధర్మశాస్త్రమునందు నేను ఆనందించుచున్నాను గాని, వేరొక నియమము నా అవయవములలో ఉన్నట్టు నాకు కనబడుచున్నది. అది నా మనస్సునందున్న ధర్మశాస్త్రముతో పోరాడుచు నా అవయవములలో నున్న పాపనియ మమునకు నన్ను చెరపట్టి లోబరుచుకొనుచున్నది.* రోమా. *7:22,23*

మంచిచెడ్డల తెలివిని ఉపయోగించుకొను వయస్సునకు మానవులు ఎదిగిన తర్వాత, పై లేఖనములో వివరించబడిన ఉద్వేగములు (tensions), మానవునిలో చోటుచేసుకొనును. ఆదాము, హవ్వలను దేవుడీతెలివితో సృష్టించలేదు. వారు, దేవుని కవిధేయులైనప్పుడు దానిని పొందిరి. వారు, ఏదెను వనము నుండి తొలగింపబడుటకు యిదే కారణము. పరిపక్వత చెందిన ప్రజల విశ్వాసముపై ఆధారపడి అప్పుడు దేవుని కృప లభ్యమయినది. అయినను, దేవుడు మానవులపట్ల దయాళుడై, భౌతిక మరణమును అనుగ్రహించుట ద్వారా బాహ్య, ఆంతర్యపురుషుని మధ్యగల ఉద్వేగము (tensions) నుండి మనలను విడిపించెను (ఆది. 3:22-24) మానవులంతా ఆదాము నుండి వచ్చిరి కాబట్టి, అందరూ యీ తెలివిని కలిగియుందురు (అపొ. కార్య. 17:26; 1 కొరింధీ. 15:45-49). అందుచేత, ఆదాము హవ్వలు పాపము చేసినపిమ్మట, భౌతిక మరణము, దేవుని నుండి కలిగిన ఆశీర్వాదమేగాని శాపము కాదు.

దేవుడు మనలను ఎందుకు సృజించెనో, యిప్పుడు మనము తెలిసికొంటిమి. అలాగే దేవుడు మనలను ఎట్లు నిర్మించెను అనుదానికి సంబంధించిన కొంత సమాచారమును కూడా తెలిసికొంటిమి. అయితే, యిప్పుడు దేవుడు మనలోనుంచిన (కోరిక, లక్ష్యము)ల శక్తిని ఆలోచించుదము. మన కోరికలను తృప్తిపరచుకొనుటకు ప్రయత్నించునట్లు మనలను, కొన్ని సహజశక్తులు కదలించుచున్నట్లు మనము గుర్తించినను, గుర్తింపక పోయినను, పుట్టుక మొదలుకొని యింత వరకు ఆ యా దిశలలో మనము కదలుచునేయున్నాము. కాబట్టి, "మనలను కదలించు ఆ సహజశక్తి ఏమిటి?" అని అడుగ గోరెదము.

కోరికలలో కొన్నింటిని సృష్టికర్త మనలో నుంచుట సాధ్యమేనని భావించుదము. కొందరు వీటిని, సహజ (inherited drives) వాంఛలని వ్యవహరింతురు. మనము కోరుకొనునట్లుగా, దేవుడు మనలను రూపొందించిన పక్షమందు, ఆసహజకోరికలను మనము సంతృప్తిపరచుకొను పథకమాయన కలిగియుండునని తలంచుట, జ్ఞాన యుక్తము. దేవుడు మనలోనుంచిన సహజకోరికలు ఆరోగ్యకరమైనవనియు, వాటిని సంతృప్తిపరచినప్పుడు, అవి మనకు **ఆనందము** నిచ్చుననియు యీ సందర్భమున చెప్పగోరెదము. అయితే మానవులు, మంచిచెడ్డల తెలివి

వలనను, పాపమైన చెడును ఎన్నుకొనుటవలనను, ఎన్నడు తృప్తిపరచబడని అనారోగ్యవాంఛలను వృద్ధిచేసు కొనుచున్నారు. శరీరదురాశ అనగా యిదియే. మనము ఎన్నోరకములుగా ఆలోచించుటకు కారణమిదియే (రోమా. 13:14).

మానవ జీవితముగూర్చి అధ్యయనము చేయు పండితులు, మానవుడు కొన్ని సహజకోరికలతో పుట్టుచున్నాడని తెలియజేయుచున్నారు. మానవజ్ఞానమును మనము పూర్తిగా నమ్మలేము. అయితే, దేవుని వాక్యము ద్వారా దానిని పరీక్షించగలము. దేవునియొక్క సృష్టినిగూర్చి మానవుడు కనుగొనిన విషయములు, ఉపయోగకరము కాగలవు. మన విజ్ఞానశాస్త్రవేత్తలు, ముఖ్యముగా వైద్యము (medicine) మనో విజ్ఞానశాస్త్రము (psychology) మరియు సామాజిక శాస్త్రరంగములలో కనుగొన్న విషయముల కొరకు కృతజ్ఞులమైయున్నాము. వారియొక్క సిద్ధాంతములన్నియు నిజమని నిరూపించబడలేదు. వాటి ఉపయోగమును గూర్చిన పరీక్షలో అన్నియు విఫలము కాలేదు.

మనలను గూర్చి మనము అర్థముచేసుకొనుటలో, అవి ఉపయోగపడగలవేమో అని చూచుటకు మానసిక విజ్ఞానశాస్త్రవేత్తలు సూచించిన సహజవాంఛలలో కొన్నింటిని గూర్చిన సిద్ధాంతములను పరిశీలించుదము. మనము కొన్ని సహజ వాంఛలతో సృష్టింపబడితిమని చెప్పుకొను వీరి మాట సరియైనప్పుడు, ఆ వాంఛలను తృప్తిపరచు కార్యక్రమమును, మన సృష్టికర్త కలిగియుండవలెను. ఉదాహరణకు **ఆకలి, లైంగిక వాంఛ, సాంఘీక అంగీకారము, సాధన, మరియు భద్రత** అను వాటికి సంబంధించిన తృప్తిని కోరుకోరికలను మనము కలిగియున్నామని తలంచవచ్చును. దేవుని వాక్యములో, ఈ ప్రతీ ఒక్క కోరికను ఎట్లు సంతృప్తి పరచుకొనవలెనో, వాటిని యేసు బోధించు చున్నందున, యిది సత్యమైన సిద్ధాంతముగా అగుపించును.

యేసు మనో విజ్ఞానశాస్త్రవేత్తకాడు. వారు జీవితమును గూర్చి బోధించలేదు. ఆయన జీవమైయున్నందున, జీవమును బోధించెను. మానవులందరిని ఆయన ఎరుగును (యోహాను 2:24) మనలను గూర్చి మనము అర్థము చేసికొనుటలోను, దేవుడు మనలను సృష్టించిన విధానములో సంతృప్తి కనుగొనుటలోను, యేసు మనకు సహాయము చేయగలడు. మన ప్రాథమిక, ఉన్నతమైన అవసరతలను సంతృప్తిపరచు కొనుటకై, సక్రమమైన మార్గముద్వారా, ఆరోగ్యవంతమైన భావోద్రేకములను (healthy emotions) అభివృద్ధి చేసికొనుటకు మరియు మనము సంతోషించుటకు యేసునొద్ద మనకు సాహాయము లభించును. ఆరోగ్యకరమైన భావోద్రేకములు, యేసుక్రీస్తు వంటి మూర్తిమంతమును (personality) వివరించును. మత్తయి 5:3-12లో మనము ఎనిమిది మంచి ఆరోగ్యకరమైన భావోద్రేకములను కనుగొనగలము. ఈ వైఖరులను మన మనస్సులో నేర్చుకొని, మన హృదయములలో వాటి యందు విశ్వాసముంచి, మన ప్రవర్తనలో వాటిని అభ్యసించగలము. అవి ఈ విధముగా మన వ్యక్తిగత "స్వభావపు" ఉద్రేక వైఖరులుగా మారినవి. తద్వారా తప్పనిసరిగా సంతోషము అనుసరిస్తుంది.

మన కోరికలకు సంబంధించిన యేసు బోధలు కొన్ని, మనమిప్పుడు ఆలోచింతుము. స్వభావమును బట్టి ఆహారము మరియు పానము వంటి ప్రాథమిక అవసరతలను, మనము కలిగి యున్నాము. ఇవి సహజ కోరికలని పిలువబడును. ఏలయనగా, వీటిని కోరుకొనుటకు ఎవరూ మనకు నేర్పించనవసరము లేదు. ఆహారము, వస్త్రము, మరియు నివాసమువంటి ప్రాథమిక అవసరతలు, మనము కలిగియున్నట్లు యేసుకు తెలుసు. ఈ ప్రాథమిక అవసరతలు ఎల్లవేళల, ఎట్లు సంతృప్తి పరచుకొనగలమో, యేసు యీ క్రింది వాక్యములో వివరించెను.

*కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును.*
*మత్తయి 6:33*

జీవితములో మనకుండవలసిన సముచిత స్థానము దేవుని రాజ్యములో మనకొరకు సిద్ధపరచబడినందున, వాటిని మనము వెదకినట్లైతే, భూమిపైనున్నప్పుడు, మన ప్రతీ అవసరములు అనుగ్రహింపబడును. దేవుడు మనలను రూపొందించిన విధానమునకు అనుగుణముగా, పనులన్నటిని చేసెను. ఉదాహరణకు, మనము **లైంగికవాంఛను** కలిగియున్నాము. ఈ కోరికను సంతృప్తిపరచుకొనుటకై సంపూర్ణమైన పథకమును, లేఖనములు బయలుపరచుచున్నందున, దీనిని నమ్మగలము (మత్తయి 19:4-6; హెబ్రీ. 13:4). ఒక పురుషుడు, ఒక స్త్రీ వివాహమందు జతపరచబడవలెనని, ఈ క్రింది లేఖనము తెలుపుచున్నది.

*అయినను జారత్వములు జరుగు చున్నందున ప్రతివానికి సొంతభార్య యుండవలెను. ప్రతి స్త్రీకి సొంత భర్తయుండవలెను.* *1 కొరింధీ. 7:2,3*

మానవులు తరుచూ లైంగిక వాంఛను గూర్చిన దైవాజ్ఞను విస్మరిస్తారు. దాని ఫలితము దుఃఖము, గొడవలు; అయినప్పటికి, స్త్రీ పురుషులు, దేవుని వివాహ ప్రణాళికను అంగీకరించినప్పుడు, ఇరు పక్షాలు సంతృప్తిని, సంతోషమును కలిగి యుండు అవకాశం పొందుతారు. ఇరువురు వారి లైంగిక వాంఛతో తృప్తిని పొందుతారు. దీనిని ఇరువురు అర్థం చేసుకొని ఒకరినొకరు తృప్తిపరచుకొనుటకు సహకరించాలి. వివాహములో లైంగికత్వము, దేవుని రాజ్యములో శక్తివంతమైన పిల్లలను కలిగి యుండుటకు దేవుడు ఏర్పరచిన ఖచ్చితమైన మార్గము (ఆది. 1:28). ఒకరి నొకరు తృప్తిపరచుకొనుటలో సహకరించుకొనుట వలన, ఒకరిపట్ల ఒకరికి ఉన్నటువంటి ప్రేమ, పుట్టే పిల్లలకుదివ్యమైన గృహమును అందిస్తుంది.

మన శీలముయొక్క బలము మరియు సంతోషము, మన సహజవాంఛల తృప్తిపైనే అత్యధికముగా ఆధారపడి యున్నది. మనము వాటిని తృప్తిపరచుకొనుటకు సరియైన పద్ధతిని ఎన్నుకోవాలి. మనము ప్రయోగము చేయుటకు ప్రయత్నించలేము. ఏలయనగా, ఒకవేళ మనము తప్పుడు పద్ధతులను ఎన్నుకొన్నట్లైతే, మన సహజ వాంఛలను తృప్తిపరచుకొనలేముగాని, **అనారోగ్య**

**లక్షణములను** మాత్రము మనము పెంచుకొనగలము. మరియు తప్పుడు విధానములు ఎన్నటికి తృప్తిచెందని దురాశను పెంచును. గాని, మనము తప్పుడు పద్ధతులతోనే ప్రయత్నించెదము మరియు అనారోగ్యమైన వ్యక్తిత్వలక్షణములను పెంపొందించుకొందము. మరియు తప్పు క్రమమును మనమనుసరించినా, అది దురాశను పెంచునే గాని, సంతృప్తిని ఇవ్వదు. దురాశ, ప్రజలు తప్పు మార్గములో పరిశోధన చేయునట్లు పురికొల్పుతుంది. కాని సంతృప్తి మాత్రం లభించదు. వారి శీలము బలహీనమవుతుంది మరియు అనారోగ్యకర వ్యక్తిత్వ లక్షణములు అభివృద్ధి చెందుతాయి.

మరి యొక విధముగా చెప్పవలెనన్న, మన కోరికలను తృప్తిపరుచు విధానము లను మనము విడిచినయెడల, జీవితపు సవాళ్ళను ఎదుర్కొను మనశక్తిని, మనమే రద్దు చేసు కొన్నట్లగును. మనము బలహీనమైన వ్యక్తులము. మన శీలము యొక్క శక్తి, దేవుడు మనలో సృష్టించివుంచిన కోరికలు మరియు ఆ కోరికలను తృప్తిపరుచు కొనుటకు ఆయన ఏర్పరిచిన విధానన ములను అనుసరించుటపైనే ఉత్పన్న మవుతాయి. మన అవసరత లక్ష్యమును సాధించు కార్యక్రమము యిదే. మన అవసరతలను తృప్తి పరుచుటకు, దేవుని ఆజ్ఞలను కనుగొని అంగీకరించుట అనునది, చాలా ప్రాముఖ్యమైన విషయము. ఎప్పుడైతే మన వాంఛలను తృప్తిపరుచుకొనుటకు మనము దేవుని ఆజ్ఞలను పాటించెదమో, అప్పుడే మనము, తృప్తిని సాధించగలము. గనుక, మనము ఆరోగ్యకరమైన భావోద్రేక లక్షణములను పెంపొందించు కొనగలము. మనము **సంతోషముగా** నుండు మనుష్యులము.

కలుపుగోలుతనము (sociability) ద్వారా తృప్తిపరచబడు అవసరతలు మనము కలిగి యున్నామని కూడా వింటిమి కదా! మనమందరము స్నేహితులను కోరుకొనమని ఎవరైననూ చెప్పగలరా! చిరుప్రాయములోనే శిశువులు సహా, స్నేహితులను సంపాదించ కొనగోరుదురుగదా! కావున. యిది ఒక సహజ కోరిక అని, మనము నమ్మవచ్చును. మనలో దేవుడుంచిన భాగమిది. సాంఘీకరణము అనేది నేర్చుకొనిన శీలము కాదు.

యేసుక్రీస్తు రక్తమందలి మన విశ్వాసమునుబట్టి, దేవుడు మనలను తనకు అంగీకారమైన వారినిగా చేసుకొని యున్నాడు. ఈ క్రింది లేఖనములను ఆలోచించుము.

> *ఆదేమనగా, దేవుడు వారి అపరాధములను వారి మీద మోపక, క్రీస్తునందు లోకమును తనతో సమాధానపరుచుకొనుచు, ఆ సమాధాన వాక్యమును మాకు అప్పగించెను* *2 కొరింథి. 5:19.*

> *మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మన కెట్టి ప్రేమ ననుగ్రహిచెనో చూడుడి మనము దేవుని ప్లిలలమే. ఈ హేతువుచేత లోకము మనలను ఎరుగదు, ఏలయనగా అది ఆయనను ఎరుగలేదు* *1 యెహాను 3:1*

దేవుడు మనలను పరిశుద్ధపరచినపుడు, పరిశుద్ధాత్మ మనలను సహవాసములో అంగీకరించును 2 కొరింథి. 13:14 మనవంటివారైన యితర క్రైస్తవులతో నిత్య సహ వాసము మనకీయబడెను. 1 పేతురు 1:22:25 శరీరముగా పనిచేయుచున్న క్రీస్తు సంఘమే మన కలుపుగోలుతనమునకు దేవుడు చేసిన ప్రస్తుత ఏర్పాటు1 కొరింథీ.12:12-26.

సాధన అనునది మన ప్రాధమిక అవసరతలలో ఒకటని తలంచి యుంటిమి. మనము ఒక లక్ష్యమును సాధించి, సాధించిన విషయములో సాంఘీకాంగీకరమును పొందినపుడు, కొద్దిపాటి ఘనత మనకు లభించును. మహిమను వెదుకువారు దుర్మార్గులని కొందరు తలంచుచున్నారు. కాని మరికొందరు, మరేదియు ఆలోచింపక ఘనతను అంగీకరించుచున్నారు. ఈ రెండు వైఖరులలో ఏది సరియైనది? లేక రెండును సరియైనవేనా? దేవుడనుగ్రహించు “కుమారత్వము”ను దేవుని వాక్యము మనకొక బహుమానముగా అనుగ్రహించుచు, మనలను ప్రోత్సహపరచుచున్నది. ఉన్నత లక్ష్యమును చేరుటే సాధన అయిన యెడల, నిశ్చయముగా యీ క్రింది లేఖనములు, యీ కోరికకు సంతృప్తిని అనుగ్రహించును.

> *కాబట్టి నీవిక దాసుడవు కావు కుమారుడవే. కుమారుడవైతే దేవుని ద్వారా వారసుడవు* *గలతీ 4:7*

> *ఒకప్పుడు ప్రజగా ఉండక యిప్పుడు దేవుని ప్రజయైతిరి ఒకప్పుడు కనికరింపబడక యిప్పుడు కనికరింప బడినవారైతిరి.* *1 పేతురు 2:10*

దేవుడు తన కృప ద్వారా మనకు అనుగ్రహించు ఘనత పొందవలెనను కోరికను, నిశ్చయముగా దేవుడు మనయందుంచెను. సహజ కోరికలైన సాంఘీకాంగీకారము, సాధనలనను సంతృప్తిపరచు పథకము మనకు మహిమనిచ్చును. (లూకా 14:7-14) లోని యేసు చెప్పిన ఉపమానమును దయచేసి చదువుము. అగ్రపీఠములను కోరిన వారిని, ఆయన ఖండించలేదని గమనించవచ్చును. తద్భిన్నముగా, క్రీస్తు వారికి దానిని పొందుట ఎట్లో తెలిపెను. మనము విలువైన వారమని గుర్తింపబడుటయే ఘనత. మనలను మనము మరియు యితరులు, యీ విధమున ఎంచినపుడు, మనకు మహిమ లభ్యమగును. **తృప్తినిచ్చుమహిమ** పొందుటకు ముందుగా యితరులకు సేవ చేయునట్లు మనలను మనము తగ్గించుకొనవలెను. ఘనత అను స్థితితో పాటు సాంఘీకాంగీకారమును కూడా మనము పొందవలసి యున్నది. గాన యిది యదార్థమే.

దేవుని చిత్తమునకు విధేయులగునట్లు, మన విశ్వాసము మనలను నడిపించినపుడు, కాలములో ఇప్పుడు మానవునికి సాధ్యమైన మహోన్నతస్థానమును మనము సాధింతుము. మనము దేవుని కుమారులము, అదే సమయమందు దేవునితో సహ వాసము లేక “సాంఘీక -అంగీకారము”ను కలిగియుందము. మనము దేవుని యొక్క దత్తపుత్రులము గనుక, ఈ ఘనమైన స్థానమును బట్టి, దేవుడు నిత్యమహిమలో పాలు పొందుదుమని నిరీక్షించుచున్నాము. (రోమా. 5:1-5). భౌతికపరమైన సాధన కొరకు ఎక్కువగా వెదుకవలదని హెచ్చరింపబడితిమి. ఆత్మీయసాధన కొరకైన మనగురి, అసాధ్యమైనది కాదు (1 తిమోతి 6:6-12; మత్తయి 6:19-21).

చివరికి **భద్రతయను** కోరిక మనము కలిగియుండలేదని ఎవరు వాదించగలరు? మనకు భద్రత యుండినపుడు, మనము అనుభవించు స్థితి, సమాధానమైయున్నది. యేసురక్తమునందలి విశ్వాసము ద్వారా, దేవుడు దయతో క్రీస్తునందు అనుగ్రహించిన ప్రతీ ఆశీర్వాదము యొక్క అంతిమఫలితము, **సమాధానమని** చెప్పుట సమంజసమే (రోమా. 5:1). నీతిమంతులని తీర్చబడినవారే, దేవునితో సమాధానము కలిగియుందురు గనుక వారు తమలో తాము సమాధానము కలిగియుందురు.

సంతోష భరితులమగుటకు ముందుగా, మనము చెప్పుకొనిన ఈ సహజ వాంఛల యొక్క సంతృప్తి, మనము కలిగియుండవలసినది. తృప్తిపరచు దేనినైనను లేక మన కోరికలను తృప్తిపరచునని మనము అనుకొనిన వాటినైనను, మనము ప్రేమింతుము. దేవుడు మనకను గ్రహించిన మన స్వాభావిక కోరికలను సంతృప్తిపరచుటకైన ఆయన యొక్క పథకమునందు మనకు విశ్వాసము లేనిదే, మనము దేవుని ప్రేమించలేము. దేవుని కార్యక్రమము కాలము, నిత్యత్వము అను రెండింటియందును పనిచేయును. కాలమునందు ఇప్పుడు క్రైస్తవుడు వెదకు దేవుని రాజ్యము మన సహజ అవసరతలైన ఆకలి, నివాసముల కొరకు మనకు సంతృప్తిని అందిస్తుంది. మరియు మన భద్రత అను అవసరతను తృప్తిపరచుకొనుటకు దేవుని రాజ్యమునందలి నిత్య జీవము మాత్రమే మన నిరీక్షణ. క్రింది సంగతులను ఆలోచించుము.

> *అప్పుడాయన శబ్దము భూమని చలింప చేసెను గాని యిప్పుడు -నే నింకొకసారి భూమిని మాత్రమే కాక ఆకాశమును కూడా కంపింపచేతును అని మాట యిచ్చియున్నాడు. ఇంకొకసారి అను మాట చలింప చేయబడనివి నిలుకడగా ఉండ నిమిత్తము అవి సృష్టింబడినవన్నట్టు చలింప చేయబడినవి బొత్తిగా తీసివేయడునని అర్థమిచ్చుచున్నది. అందువలన మనము నిశ్చలమైన రాజ్యమును పొంది, దైవ కృప కలిగియుందము. ఆ కృప కలిగి వినయభయ భక్తులతో దేవునికి ప్రీతికరమైన సేవచేయుదము, ఏలయనగా మన దేవుడు దహించు అగ్నియైయున్నాడు.* హెబ్రీ. 12:26-29

మానవులు తన సొంత గృహస్తులైయుండాలని దేవుడు వారిని సృజించాడు తన ఉద్దేశానుసారముగా ఆయన మనలను సృజించినాడు. కొన్ని సహజ వాంఛలతో ఆయన మనలను రూపించాడు. మనము కొంత సంతృప్తిని సాధించిన తరువాత లేక కొన్ని సందర్భములలో, మన సహజావసరతలు తృప్తిపరచబడగలవను నిరీక్షణ కలిగిన తరువాత, ఆత్మ ఫలమైన నిత్య జీవపు లక్షణం మానవ జాతిలో అభివృద్ధి చెందగలదు. ఆనందకరమైన ఒక గృహమును దేవుడు కోరుచున్నాడు. మనలను మనము అర్థము చేసుకొని, దేవునిసంకల్పమును అంగీకరించిన యెడల, సంతోషమును కనుగొనగలము. ఇదే మానవుని గూర్చిన సత్యము.

దేవుని వాక్యమును ప్రకటించువారు మరియు బోధించువారు, మనుష్యుల స్వభావమును ఎరిగినవారై, వారికి దేవుని వాక్యమును ప్రకటించాలి. మానవాళి సహజమైన అవసరతలను తీర్చు కార్యక్రమము, శుభవార్తలో నిశ్చయముగా చేర్చబడి యున్నదని మనము జ్ఞాపకము చేసుకొనవలెను. దేవుడే ఏకైక సంపూర్ణ పథకమును అనుగ్రహించెను గనుక, ఇది తేలికయైనదియు మరియు ఆనందదాయకమైయున్నది. ఉదాహరణకు - మృతుల పునరుత్థానము అను దేవుని కార్యక్రమము లేకుండా, వైద్యులు, భద్రతయను మన అవసరతకు సరియైన పథకమును చూపలేరు. కాలము అనునది ప్రారంభమైనప్పటి నుండి, ఒకరి తరువాత మరియొకరు చనిపోవుచున్నా గణాంక వివరాలను గమనించుము. వైద్యులు కూడా. మృతుల పునరుత్థానము లేకుండా, ఈ శాతానికి భద్రత ఎక్కడ ఉన్నది? దేవునిరాజ్యమును మనము ప్రకటించు నపుడు, ఆయన మనలను ఎందుకు? మరియు ఏలాగు సృష్టించెనో, మన మనస్సులో ఉంచుకొందము. దేవుని రాజ్యములో నిత్యము నివసించుటకు మనము సృష్టింప బడితిమని జ్ఞాపకము చేసికొనవలెను. అందుచేత, మనము నిర్మింపబడిన విధానము లోనే మనము సంతృప్తి పొందు కార్యక్రమమును అది మనకు అను గ్రహించును.

## చర్చ కోసం ప్రశ్నలు

1. దేవుడు మనవాళిని ఎందుకు సృజించెను?
2. క్రైస్తవులను తన కుమారులుగా దత్తత చేయుబడునట్లు దేవుడు ఎప్పుడు ఏర్పరచెను?
3. మహిమ విషయములో లోకమును పాడు చేసినదెవరు? దేవుని సంకల్పమును యిది అపివేసేనా?
4. “ముందుగా నిర్ణయించెను” అను భావన మనకెట్లు ముఖ్యము?
5. ఈ లోకము కొరకైన దేవుని సంకల్పము ఎప్పుడు ముగియును?
6. జన్మించిన ప్రతీ శిశువు తన కుమారుడగుటకే దేవుడు సృష్టించెనని చూపు ఒక్క వచనమిమ్ము?
7. మానవుని యొక్క రెండు ముఖ్యభాగములను వర్ణించు బైబిలు పదజాలమును వరుసగా వ్రాయుము?
8. శిశువులోని ఏ భాగము తల్లిదండ్రుల నుండి సంక్రమించెను? నీ జవాబు కొరకు దయచేసి ఒక వచనమిమ్ము?
9. బాహ్య, ఆంతర్యపురుషుల మధ్య ఏ సంఘటన స్పష్టమైన ఎడబాటు కలిగించెను?
10. క్రైస్తవులకు భౌతికమరణము ఎప్పుడు ఆశీర్వాదమగును?
11. కొన్నింటివైపు మనలను కదలించు శక్తులు గలవని ఏల మనము ఆలోచింపవలిసి యున్నది? ఈ శక్తులను గూర్చి దేవుని కెరుకేయని మనమేల తలంపవలసి యున్నది?

12. సాధారణముగా అంగీకరించబడిన కొన్ని సహజ కోరికలను వ్రాయుము? ఈ పాఠములో తెలుపనివి యింకను ఏమైనను గలవని నీవు అనుకొనగలుగు చున్నావా?
13. యేసు మన యొక్క ఆకలి అను సహజవాంఛను ఎరిగినవాడేనని మనకెట్లు తెలియును?
14. ఆపొస్తలుడైన పౌలు మన లైంగిక వాంఛను గూర్చి సమాచారమును పొందెనను టకు ఒక వాక్యమును తెలుపుము?
15. సంఘ కుటుంబము ఏ కోరికను తీర్చుకొనుటలో మనకు సహాయము చేయును?
16. మహిమ పొందుటకు ఏ రెండు సహజవాంఛలు తృప్తి పరచబడవలెను?
17. నిత్యమహిమ అందరికి ఎందుకు వర్తించును?
18. మనము దేవునిని ఎట్లు ఎక్కువగా ప్రేమించగలము?
19. మన సహజ కోరికలను సంతృప్తిపరచు సంపూర్ణమైన కార్యక్రమము కలిగి యున్నామని ఏల చెప్పగలము?
20. మానవాళికి ఏది శుభవార్త?